విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర - వేలేరుపాడు : అంగన్వాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సిపిఐ అనుబంధ సంఘం ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. సక్రమంగా బిల్లులు కాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మని వారు వాపోయారు. ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలను అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి నెల వర్కర్స్ వేతనాలతో పాటు సెంటర్లకు సంబంధించిన బిల్స్ కూడా అందచేయాలని, ముఖ ఆధారిత అటెండెన్సు తొలగించాలని, తమని ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని, పెండింగ్, ఈవెంట్, డైట్ బిల్లులు విద్యుత్ చార్జీలు చెల్లించాలని కోరారు. 2018 నుండి ఇప్పటివరకు ఇవ్వవలసిన టిఏ డిఏలను వెంటనే ఇవ్వాలని అభ్యర్థించారు. అనేక ఇబ్బందులతో సతమతమవుతున్న అంగన్వాడి సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము, ఏఐటీయూసీ మండల కార్యదర్శి చందా రమాదేవి, కౌలురి సైదా, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ. 5 లక్షలు కేటాయించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రాష్ట్రంలో పేద ప్రజలు నిర్మించు కుంటున్న గృహాలకు రూ.5 లక్షలు మంజూరు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు కోరారు. మండలంలో కనకద్రి పురం గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు , ఇల్లు నిర్మించి ఇస్తామని ప్రజలను నమ్మబలికి వాటిని మధ్యలోనే వదిలేసారని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు గృహాలు నిర్మించుకోవడానికి రూ. 1 లక్ష80వేలు సరిపోవడం లేదని,రూ. 5 లక్షలు గృహాలు నిర్మించుకోవడానికి మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయక కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు, సీపీఐ, మహిళా నాయకురాలు వేల్పుల లక్ష్మి, గృహ నిర్మాణాలు చేసుకుంటున్న లబ్ధిదారులు పాల్గొన్నారు.

పెంటపాడులో : పెంటపాడు మండలం యానాలపల్లి గ్రామంలో మారెమ్మ మురుగుకోడ్‌లోజగనన్న ఇళ్ల స్థలాలు కేటాయించారు. సోమవారం సిపిఐ పోరుబాట కార్యక్రమంలో భాగంగా సిపిఐ పెంటపాడు మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు నాయకులు బండారి శ్రీనివాసరావు స్థలాలను పరిశీలించారు. కొంత రోడ్డు మారెమ్మ మురుగుకోడ్ మధ్యలో కేటాయించారు. ఇచ్చిన స్థలాలు చాలామందికి బిల్డింగ్ కట్టుకోవడానికి సరిపడక పునాదులు వేయడానికి ఇబ్బందిగా మారింది. లబ్ధిదారులకు ప్రభుత్వం ఇచ్చిన రుణము తక్కువ ఇచ్చిన స్థలం తక్కువ ఏమి చేయలో తెలియని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం రుణం రూ.5 లక్షల పెంచాలని, స్థలం ఇబ్బంది ఉన్నవారికి వేరే చోట స్థల కేటాయించాలని అన్నారు.

పెదవేగి ఆయిల్ పామ్ పరిశోధనా కేంద్రం డైరెక్టర్‌గా డాక్టర్ కంచర్ల సురేష్

విశాలాంధ్ర - పెదవేగి : ఏలూరు జిల్లా పెదవేగిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ రీసెర్చ్ డైరెక్టర్‌గా డాక్టర్ కంచర్ల సురేష్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కంచర్ల సురేష్ మాట్లాడుతూ పెదవేగి ఆయిల్ ఫామ్ పరిశోధనాకేంద్రం పేరు ప్రతిష్టతలు మరింత ఇనుమడింప చేసే విధంగా అధికారులు, సిబ్బంది శ్రద్ధతో పనచేయాలన్నారు.

నేడు ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన దీక్షలు

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జనవరి 27వ తేదీన విశాఖలో చేపట్టిన కార్మిక గర్జన కార్యక్రమానికి సంఘీ భావంగా ఈ నెల 24వ తేదీ మంగళవారం ఉదయం 10గంటలకు స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో జరిగే నిరసన దీక్షలను విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి జె.వి.రమణ రాజు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య హాజరవుతారని తెలిపారు.

ఫ్యాక్టరీ కార్మికుడు గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర - తణుకు : తణుకు అక్కమాంబ టెక్స్ టైల్స్‌లో పనిచేస్తున్న గోపరాజు సుబ్రహ్మణ్యం అనే కార్మికుడు ఫ్యాక్టరీలో డ్యూటీ చేస్తూ గుండెపోటుతో ఆదివారం రాత్రి 11.30 గంటలకు ప్రాణాలు విడిచాడు. డ్యూటీ చేస్తున్న సుబ్రహ్మణ్యం కు గుండెపోటు రావడంతో ఫ్యాక్టరీ సిబ్బంది చికిత్స నిమిత్తం తణుకు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. సుబ్రహ్మణ్యంను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. .సుబ్రహ్మణ్యం భౌతిక కాయానికి ప్రభుత్వాసుపత్రి వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. తమ కళ్ళముందే తోటి కార్మికుడు చనిపోవడంతో కార్మికులు సుబ్రహ్మణ్యం మరణాన్ని జీర్ణించుకోలేక తీవ్ర ఆవేదనకు గురయ్యారు.మృతుడు సుబ్రహ్మణ్యం వయస్సు 39 సంవత్సరాలు. స్వగ్రామం పైడిపర్రు. భార్య, ఇరువురు కుమార్తెలు,తల్లి, తండ్రి వున్నారు. సుబ్రహ్మణ్యం మృతికి అక్కమాంబ టెక్స్ టైల్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి తుమ్మలపల్లి శ్రీనివాస్, కోశాధికారి కె.నాగశివశంకర్, ఉపాధ్యక్షులు దేవ పెద్దిరాజు,అనంత విక్రం,పుచ్చకాయల భాస్కరరావు, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి పంపన శ్రీను తదితరులు తీవ్ర సంతాపాన్ని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ఘనంగా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఉండి : ఉండి మండలం మహాదేవపట్నం గ్రామ పంచాయతీ పరిధిలోని సన్రైజ్ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహిం చారు. శివ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో తొలుత వృద్ధులతో కేక ను కట్ చేయించారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. పళ్ళు, స్వీట్స్ ను అందించారు. వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొట్టుముక్కల సత్య వర్మ మాట్లాడుతూ లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలను సంక్రాంతి పండగ తర్వాత మరో పండుగలా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు మోపిదేవి నాగ శ్రీనివాస్, పొత్తూరి పణి వర్మ, బురిడి రవిబాబు, గంధం బుజ్జి, వత్సవాయి సూర్యనారాయణ రాజు, వత్సవాయి సుజాత, దూసన పూడి రాంబాబు, కలిదిండి కిషోర్, గుత్తుల శ్రీనివాస్, ఈశ్వరుడు, కొనగల్ల నాగేశ్వరరావు, బొల్లా శేషు, బాబి తదితరులు పాల్గొని మాట్లాడారు.

విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-నూజివీడు : 34వ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని గొల్లపల్లి జడ్పీహెచ్ స్కూలులో సోమవారం విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నూజివీడు రూరల్ ఎస్ఐ టి.రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, ప్రయాణంలో తీసుకోవల సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు పరిరక్షణకు పోరాడుదాం

విశాలాంధ్ర - నూజివీడు టౌన్ : విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం కంకణ బద్ధులై పోరాటం చేయాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని కోరుతూ సిపిఐ, ఏఐటీయుసి చేపట్టిన దీక్షలకు సంఘీభావంగా సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ 32 మంది ఆత్మబలిదానం, ప్రజా ప్రతినిధులు తమ పదవుల త్యాగంతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రధాని మోడీ కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా దారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. రెండేళ్లుగా కార్మికులు దీక్షలు చేపడుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చీమకుట్టినట్లయినా లేదన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ రాష్ట్ర ప్రజల సొత్తన్నారు. ఫ్యాక్టరీ ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ చేయడానికి అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్ శక్తుల బారి నుంచి కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలు చేయాలన్నారు. ఏఐటియుసి కార్యనిర్వాహక అధ్యక్షులు చలసాని రామారావు మాట్లాడుతూ కార్మికులు శ్రమపడి ఎంతో అభివృద్ధి పరిచిన విశాఖ ఉక్కును కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయటం దారుణం అన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరిస్తాం లేదా మూసివేస్తామని కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ అనడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ ఏలూరు జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు, సిపిఐ సీనియర్ నాయకులు కొమ్మన నాగేశ్వరరావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి సిహెచ్ పుల్లారావు, పలువురు సిపిఐ సీనియర్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

భీమవరంలో : తెలుగు ప్రజల పోరాటాలు, 32 మంది ఆత్మబలిదానాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ పేరుతో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయడాన్ని విరమించుకుని ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు.సీపీఐ, ఏఐటీయుసి రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా విశాఖ ఉక్కు పరిరక్షణ కోరుతూ సోమవారం భీమవరం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన దీక్షలు నిర్వహించారు.నిరసన దీక్షలను భీమారావు ప్రారంభించి మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పెద్ద ఎత్తున ఉద్యమించి సాధించుకున్న రాష్ట్ర ప్రజల తలమానికం విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరించడం రాష్ట్ర ప్రజలను అన్యాయానికి గురిచేయడమేనన్నారు. ఏపీ విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రంలో వున్న ఏకైక పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ విశాఖ ఉక్కును సైతం ప్రైవేటీకరించడం దుర్మార్గం అన్నారు. ఏఐటీ యూసీ భీమవరం ఏరియా కార్యదర్శి చెల్లబోయిన రంగారావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణ కోరుతూ జరుగుతున్న ప్రజా పోరాటాలను పరిగణనలోకి తీసుకోకుండా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు పూనుకుంటూ నరేంద్రమోడీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు.విశాఖ ఉక్కు పరిరక్షణ కోరుతూ సీపీఐ,ఏఐటియుసి నిర్విరామంగా పోరాడుతుందన్నారు.విశాఖ ఉక్కు పరిరక్షణ కోరుతూ చేపట్టిన నిరసన దీక్షల్లో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కలిశెట్టి వెంకట్రావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాం ప్రసాద్, సికిలే పుష్పకుమారి, పార్టీ జిల్లా సమితి సభ్యులు నామాన వెంకటేశ్వరరావు,సనపల శ్రీను,కోన గొల్లయ్య,ఆకలి రాము, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కిలారి మల్లేశ్వరరావు,వేంద్ర డెల్టా పేపర్ మిల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు టి.శ్రీనివాస్, వి.వి.భద్రం, కె.సత్యనారాయణ, ఎం.మోహన్ బాబు, ఎం.రామకృష్ణ, సీపీఐ నాయకులు చెల్లబోయిన శ్రీను, కోరుకొండ బాబ్జీ, కాదూరి, రామకృష్ణ,నీ లాపు చిత్తరంజన్ , షేక్ చాన్ బాషా, బి.సత్యనారాయణ పాల్గొన్నారు.

విమలక్క ఆశయ సాధనకు ఉద్యమించాలి

విశాలాంధ్ర - ముసునూరు : అమరజీవి అబ్బినేని విమలాదేవి ఆశయ సాధనకు పోరాటం సాగించాలని, ఆమె ఆశించిన సమ సమాజ నిర్మాణం లక్ష్యంతో భూమికోసం భుక్తి కోసం ఉద్యమించా లని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని వేల్పుచర్ల గ్రామంలో అబ్బినేని విమలాదేవి 14వ వర్ధంతి సందర్భంగా జరిగిన సంస్మరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు సిపిఐ పతాకాన్ని ఆవిష్కరించారు. విమలమ్మ స్మారక స్థూపం మీద పూలదండ వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ పి.వెంకట్రామయ్య అధ్యక్షతన జరిగిన సభలో కృష్ణ చైతన్య మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం విమలక్క నిరంతరం తపించేవారన్నారు. గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఆమె కమ్యూనిస్టు పార్టీ, ఎర్రజెండాల నాయకత్వంలో అనేక పోరాటాలలో పాల్గొన్నారన్నారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, అమర్ భవన్ సొసైటీ కార్యదర్శి చలసాని వెంకట రామారావు మాట్లాడుతూ దేశంలో పేదరికం రోజురోజుకు పెరిగిపోతున్నదని, ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని తెలిపారు. వీటిని అంతం చేయకుండా సోషలిస్టు సమాజ నిర్మాణం సాధ్యం కాదని పేర్కొన్నారు. విమలాదేవి నిరంతరం ప్రజల, పేదల అభ్యున్నతి కోసం పాటుపడ్డారని, ఆమె ఆశయాల సాఫల్యతకై మనమందరం పోరాడాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ సిపిఐ కార్యదర్శి అబ్బూరి రంగారావు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి విమలక్క చేసిన కృషిని ప్రశంసించారు. విమలక్క 14వ వర్ధంతి సందర్భంగా అమర్ భవన్ సొసైటీ తరపున సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్యకు స్మారక పురస్కారాన్ని చలసాని రామారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భూమిలేని గిరిజనులకు భూ పంపిణీ చేయాలి

విశాలాంధ్ర - కుక్కునూరు : రాష్ట్రంలో భూమి లేని నిరుపేద గిరిజనులకు ప్రభుత్వం భూ పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య ఏలూరు జిల్లా కార్యదర్శి కారం దారయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సమాఖ్య కుక్కునూరు మండల రెండో మహాసభ సోడె రమేష్,వరసా లక్ష్మీ, అధ్యక్షతన కుక్కునూరు లో నిర్వహించారు. ఈ సందర్భంగా దారయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులు దళితులు చాలా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూములేని గిరిజనులకు కోనేరు రంగారావు కమిటీ సిఫార్సు మేరకు గిరిజన హక్కుల చట్టం ద్వారా భూ పంపిణీ చేయాలన్నారు. ఇల్లు లేని పేద గిరిజనులకు మూడు సెంట్ల స్థలంలో ప్రభుత్వం పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో యూనివర్సిటీలు నెలకొల్పి గిరిజన విద్యార్థులకు ఉన్నత చదువులకు అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి మాట్లాడుతూ కుక్కునూరు మండలంలో పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురవుతున్న గిరిజను లకు నిర్మించే పునరావాస కాలనీలు నామమాత్రపు వర్షానికి స్లాబ్లు లీకై వర్షపు నీరంతా ఇంట్లోనే ఉంటున్నాయన్నారు. కాంట్రాక్టర్ల అవినీతికి ఇది తార్కాణమని పేర్కొన్నారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు కొన్నె లక్ష్మయ్య మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించి వారి అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ జడ్పీటీసీ , ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాలు వరకా శ్యామల మాట్లాడుతూ దళితులు గిరిజనుల మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, దళిత చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య నాయకులు వరసా పాపారావు,సోడె నాగేష్,వరసా నాగేశ్వరరావు, సోడె రాంబాబు, ఇరమయ్య, సోమరాజు,రవ్వా అర్జున్,ఉంగా తదితరులు పాల్గొన్నారు.

భారీ ప్రదర్శన : ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య కుక్కునూరు మండల రెండో మహాసభ పురస్కరించుకొని సోమవారం కుక్కునూరులో సిపిఐ కార్యాలయం నుండి మహాసభ వేదికైన చర్చి కాంపౌండ్ వరకు గిరిజనులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రదర్శకులు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, పోడు భూమి పట్టాలకు రైతు భరోసా ఇవ్వాలని, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించాలని నినదించారు. ప్రదర్శనకు అగ్ర భాగాన ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి దారయ్య, గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, వరసా పాపారావు వరసా నాగేశ్వరరావు సోడె నాగేష్ వరసా లక్ష్మీ,సోకే రాంబాబు, సిపిఐ కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొన్నె లక్ష్మయ్య,వరకా శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ఎపి గిరిజన సమాఖ్య కుక్కునూరు మండల కమిటీ : ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య కుక్కునూరు మండల కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీ గిరిజన సమాఖ్య కుక్కునూరు మండల అధ్యక్షులుగా సోడె నాగేష్, ఉపాధ్యక్షులుగా సోడే రాంబాబు, కార్యదర్శిగా వరసా పాపారావు, సహాయ కార్యదర్శిగా సోమరాజు,మండల కమిటీ సభ్యులుగా మడకం ఇరమయ్య,సోడె రమేష్, మడకం ఉంగా, కల్లూరి భీమయ్య, సోడె నవీన్,సోడె రత్తయ్య, కనితి వెంకటరమణ, వరసా లక్ష్మి ,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జగనన్న కాలనీ ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు కేటాయించాలి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం : జగనన్న కాలనీ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఉచితంగా కేటా యించాలని సిపిఐ పశ్చిమ గోదావరిజిల్లా కౌన్సిల్ సభ్యులు మండల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక యాగార్లపల్లి 25వ వార్డులో సీపీఐ సిపిఐ శాఖా సమావేశం మొండేటి వసంత కుమారి అధ్యక్షన జరిగింది. ముందుగా ప్రజా నాట్య మండలి కళా కారుడు పూడి వెంకటరావు విప్లవ గేయాలు ఆలపించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలను మోసం చేస్తూ కాలయాపన చేస్తుందని విమర్శించారు. పెరిగిన నిర్మాణ వ్యయం కారణంగా రూ.5 లక్షలు ఉచితంగా కేటాయించి సొంత ఇంటి కల సాకారం చేయాలన్నారు. గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లు తొంబై శాతం పూర్తి చేసినా వైసీపీ ప్రభుత్వం పది శాతం పూర్తి చేసి ఇప్పటి వరకు ఇవ్వలేకపోయిందని విమర్శించారు. తక్షణం మౌలిక సదుపాయాలు కల్పించి లబ్దిదారులకు టిడ్కో ఇళ్లను స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూడి లక్ష్మి పూడి భగత్ సింగ్ ,అల్లం రాము ,బాబీ , సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథక కార్మికులకు రూ. 10వేల వేతనం చెల్లించాలి

విశాలాంధ్ర- ఏలూరు : ఏలూరు జిల్లాలో వివిధ స్కూళ్లలో మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న వర్కర్లకు నెలకు రూ.10వేలు గౌరవ వేతనం తక్షణమే చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (ఏఐ టీయుసి) జిల్లా నాయకులు కంకిపాటి బుచ్చిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కంకిపాటి బుచ్చిబాబు మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద పథకంలో పనిచేస్తున్న కార్మికులకు ఆశా వర్కర్స్‌కు ఇస్తున్న వేతనం మాదిరిగా మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10వేలు గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. మధ్యాహ్నం వంటకానికి సరిపడా గ్యాస్‌ను రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మద్దాల దుర్గమ్మ, నారపాం మనమ్మ, ఎం. రమ్య, డి.నిర్మల, కె. వెంకటేశ్వరమ్మ, డొక్కా కుమారి, నక్క కృష్ణవేణి, బి. మరియమ్మ, బలుసు సుబ్బలక్ష్మి, షేక్ నసీమా, వానరాసి సుశీల, తదితరులు పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకు పోరాడుతాం

విశాలాంధ్ర - వేలేరుపాడు : ప్రతి నిర్వాసిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాడుతామని మహిళా సమాఖ్య నాయకులు పేర్కొన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో మండల మహిళా సమాఖ్య స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వాసితులు, మహిళల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ర్యాలీ, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పదే పదే చెప్పిన నిర్వాసితులను పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్రానికి ఎంతో ఉపయోగకరమైన ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన కుటుంబాలకు నేడు ఉపాధి దొరకని పరిస్థితిని తీసుకు వచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికంగా ఉంటున్న వాళ్లకి, పునరావాస ప్రాంతాలకు, వెళ్లిన వారికి సరైన పనులు లేక ఆకలితో అలమటించే పరిస్థితి ఏర్పడిందన్నారు. గోదావరి వరదల వలన నష్టపోయిన కుటుంబాలకు నేటికీ పదివేలు ఇవ్వకపోవడం సరైన చర్య కాదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్, మండల కార్యదర్శి బాడిశ రాము, మహిళా సమాఖ్య మండల అధ్యక్ష కార్యదర్శులు పిట్టా సాయమ్మ, సోడే రమాదేవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, ఎర్ర మధు, నాగేశ్వరావు కురిమేళ్ళ వెంకటేశ్వర్లు, కరటం వెంకటేశ్వర్లు, కారం రాజమ్మ, సోడే సమత, సరియం విమల, దేశమ్మ, చుక్కమ్మ, అనంతలక్ష్మి, సాయి, కనితి వసంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఉండి : ఉండి మండలం మహాదేవపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని సన్రైజ్ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. శివ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో తొలుత వృద్ధులతో కేక ను కట్ చేయించారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. పళ్ళు, స్వీట్స్ ను అందించారు. వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొట్టుముక్కల సత్య వర్మ మాట్లాడుతూ లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలను సంక్రాంతి పండగ తర్వాత మరో పండుగలా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మోపిదేవి నాగ శ్రీనివాస్, పొత్తూరి పణి వర్మ, బురిడి రవిబాబు, గంధం బుజ్జి, వత్సవాయి సూర్యనారాయణ రాజు, వత్సవాయి సుజాత, దూసన పూడి రాంబాబు, కలిదిండి కిషోర్, గుత్తుల శ్రీనివాస్, ఈశ్వరుడు, కొనగల్ల నాగేశ్వరరావు, బొల్లా శేషు, బాబి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు మెస్ చార్జీలు పెంచాలి

విశాలాంధ్ర - నూజివీడు టౌన్ : పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికులకు మెస్ చార్జీలు పెంచాలని, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం (ఏఐటీయుసి) ఏలూరు జిల్లా అధ్యక్షులు చాట్ల పుల్లారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి, సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చాట్ల పుల్లారావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో వంట ఏజెన్సీలను నడుపుచున్నారని ,ఇప్పటికీ కార్మికులకు సరియైన గుర్తింపు లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచలేదన్నారు. చాలీసాలని మెస్ చార్జీలతో ఏజెన్సీలను నడపలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా ఒక్కొక్క విద్యార్థికి రూ. 30 మెస్ చార్జీలు ఇవ్వాలన్నారు. సమాన పనికి సమాన వేతనం కింద రూ.18వేలు జీతం పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తాహిరున్నిసా, సుబ్బమ్మ, సౌజన్య, వెంకటేశ్వరమ్మ, సుల్తానా , రాణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

27న బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగుల దేశ వ్యాప్త సమ్మె

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు ఈ నెల 27 తేదీ శుక్రవారం దేశ వ్యాప్త సమ్మె జరుపుతున్నారని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ వీ సూర్యనారాయణ ప్రకటించారు. సోమవారం స్థానిక యూనియన్ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ బ్యాంకు యాజమాన్యం అనుసరి స్తున్న మొండి వైఖరి ఈ సమ్మెకు ప్రధాన కారణ మని వ్యాఖ్యానించారు. బ్యాంకు యూనియన్ల మధ్య అనేక చర్చలు జరుగుతుంటాయని వాటిలో కొన్ని ముఖ్యమైన విషయాలలో వారు పరస్పర అవగాహన కుదుర్చుకొని ఒప్పందాలు సంతకాలు చేసుకుంటారని ,వాటిని ఇరు పక్షాలు అమలు జరపాలని, కానీ అమలు జరపవలసిన యాజమాన్యమే ఒప్పందాలు ఉల్లంఘించటం దారుణమని విమర్శించారు. తమ ప్రస్తుత కార్యక్రమాలలో ఇప్పటికే బ్యాడ్జీలు ధరించటం, జోనల్ ఆఫీసుల వద్ద మాస్ ధర్నాలు నిర్వహణ జరిగాయని,24 తేదీన జోనల్ ఆఫీసుల వద్ద నిరసన ప్రదర్శనలు జరుగుతాయని తెలిపారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజ్మెంట్ ఫెడరేషన్‌తో చర్చలు జరిపి పరిష్కార దిశగా అడుగులు వేయని పక్షంలో తప్పకుండా 27న సమ్మె జరుగుతుందని సూర్యనారాయణ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బీ. ఏడుకొండలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ప్రసాద్ కన్వీనర్ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

సీనరేజిని పంచాయతీ ఖాతాలో జమ చేయాలి

విశాలాంధ్ర- నూజివీడు టౌన్ : ప్రభుత్వ నుండి పంచాయతీ ఖాతాలు జమ చేయవలసిన సీనరేజీ సొమ్మును పంచాయతీ ఖాతాలో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం తోటపల్లి పంచాయతీ సర్పంచ్ ఆరేపల్లి శ్రీపద్మ శ్రీని వాసరావు దంపతులు సోమవారం నూజివీడు సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో గ్రావిల్ సంబంధించి క్వారీ లీజుకు తీసుకున్న వ్యక్తులు ప్రభుత్వానికి రూ.3 కోట్ల 45 లక్షల 40 వేల 515లు రాయల్టీ చెల్లించారన్నారు . దానిలో పంచాయతీ వాటా క్రింద సుమారు రూ.1కోటి సీనరేజి క్రింద పంచాయతీ ఖాతాలో జమ చేయాల్సివుందన్నారు. నేటికీ జమ చేయకపోవడంతో గ్రామంలో మౌలిక వసతులు కల్పించడానికి సొమ్ము లేక చాలా ఇబ్బంది పడుతున్నామన్నారు.అధికారులు తమ పంచాయతీ రావలసిన సేనరేజీని వచ్చే విధంగా ప్రభుత్వ ఉన్నతాధికారులతో మాట్లాడి సొమ్మును పంచాయతీ ఖాతాలో చేయాలని సర్పంచి దంపతులు కోరారు.

ఉంగుటూరుకు డూప్లెక్స్ డిజిటల్ గ్రంథాలయం మంజూరు

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరుకు డూప్లెక్స్ డిజిటల్ గ్రంథాలయం మంజూరు అయ్యిందని సర్పంచ్ బండారు సింధు మధుబాబు సోమవారం తెలిపారు. ఈ గ్రంథాలయానికి సంత మార్కెట్లో మూడు సెంట్లు స్థలం గ్రామపంచాయతీ వారు కేటా యించారు. భవన నిర్మాణానికి రూ.16 లక్షలు మంజూరయ్యాయి. నిర్మాణానికి సంబంధించి మార్కింగ్ పనులు చేస్తున్నట్లు సర్పంచి తెలిపారు.

అసైన్డ్ భూములను పేదలకు పంచాలి

విశాలాంధ్ర - ఏలూరు : కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా కలెక్టర్ వద్ద ధర్నా చేసి వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఓట్లతో గెలిచి పేదలకు చెందిన భూములను అక్రమంగా అనుభవిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా తాత్సారం చేస్తూ పేదలకు ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. సంక్షేమ పథకాల పేరుతో పేదలను మభ్యపెడుతూ అసలైన భూ యజమానులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దెందులూరు మండలం దోసపాడు గ్రామంలో గత 7, 8 నెలల నుండి దళితులు, పేదలు, పోరాటం చేస్తూ మా భూములు మాకు ఇవ్వాలని కోరుతూ మండల, జిల్లా రెవెన్యూ శాఖ అధికారులకు విన్నవించు కున్నా చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లుగానే అధికారులు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల భూములు ఆక్రమించుకుని అనుభవిస్తున్న వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి.ఆనందరావు, వెంకటరమణ, లాజర్ మణి, జాన్ రాజు,లక్ష్మీ, లలిత, నాగేంద్ర, మాణిక్యం, కుమారి, దేవకృపా,తదితరులు నాయకత్వం వహించారు.

రూరల్ ఎస్ఐగా వీరభద్రరావు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : తాడేపల్లిగూడెం రూరల్ మండలం ఎస్ ఐ గా వి.ఎస్. వీరభద్రరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన ఆకివీడు, అత్తిలి, భీమడోలు స్టేషన్లలో ఎస్ఐగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం వి.ఆర్. లో ఉన్న వీరభద్రరావు రూరల్ ఎస్ఐగా నియమితుల య్యారు. ప్రస్తుతం ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు వి.ఆర్.కు వెళ్ళారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన రూరల్ ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో జూద క్రీడలు నిర్వహించకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం అందు బాటులో ఉంటూ సేవలందిస్తామన్నారు.

సచివాలయ వ్యవస్థతో గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర - లింగపాలెం : గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రజల సమస్యల పరిష్కారానికి పూర్తి స్థాయిలో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే ఎలీజా అన్నారు. నరసన్నపాలెంలో నిర్మించిన సచివాలయ కార్యాల యపు భవనం ప్రారంభోత్సవం జరిగింది. కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయం వ్యవస్థ ద్వారా గ్రామాల ప్రజలకు పరిపాలనను అందుబాటు లోకి తెచ్చారని అన్నారు. ఈ వ్యవస్థ వల్ల ప్రజలకు ఎంతగానో ఉపయోగం కలుగుతుందని వివరించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు ముసునూరు వెంకటలక్ష్మి ప్రభుత్వ పనితీరును వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంక్షేమశాఖ వైస్ చైర్మన్ దయాల నవీన్‌బాబు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకీరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొఠారి మోహన్, రథసారథుల మండల కన్వీనర్ అన్నపనేని శాంతారావు, స్థానిక సర్పంచ్ కూరపాటి రతతయ్య, మండల పరిషత ఉపాధ్యక్షులు ఎం.సురేష్‌బాబు, కె.ఝాన్సీ, స్థానిక నాయకులు ముసునూరు వెంకటేశ్వరరావు, మండలపు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు ఎమ్మెల్యే : మండలంలోని బాదరాలలో గడపగడపకు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఆగిరిపల్లి : ఆంగ్లేయుల చెర నుండి భారతదేశాన్ని సైనికరీతిని పోరాడి స్వతంత్రం సంపాదించాలని ఉద్దేశంతో భారతీయులను సైనికులుగా తీర్చిదిద్దిన స్వతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్ర బోస్ అని బిజెపి మండల అధ్యక్షులు కొవ్వలి బాబురావు, ఉపాధ్యక్షులు రెడ్డి రామారావు అన్నారు. సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రసంగాలు ఉత్తేజాన్ని కలిగించాయన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మండల మోర్చా అధ్యక్షులు జలసూత్రం శేషగిరి రావు, కలపాల రాంబాబు, మూడి భాగ్యరాజు, అప్పికట్ల కాంతారావు, దేవా, షేక్ వలి, పఠాన్ సలీం భాష తదితరులు పాల్గొన్నారు.

యువగళం జయప్రదం చేయాలి

విశాలాంధ్ర -ఏలూరు : ఈ నెల 27 నుండి కుప్పంలో ప్రారంభం కానున్న యువగళం విజయవంతం చేయాలని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ నందు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద యువగళం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిడిపి ఏలూరు పార్లమెంటు అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి బడేటి చంటి, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు ఆశాకిరణం, ప్రభుత్వ అక్రమాలపై అలుపెరుగని పోరాటం చేస్తూ యువగళమై వస్తున్న లోకేష్ పాదయాత్రను జిల్లాలో విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గంటా మురళి, పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొరగం శ్రీనివాసరావు, అశోక్ గౌడ్,40 కేజీల కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంపారు. అనంతరం టి ఎన్ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం పేదలకు వడ్డిస్తూ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేగి సిద్దు, చావల సన్నీ, దుసరి మహేష్, అజ్జా వెంకటరత్నం, నాయుడు పవన్ టిడిపి నాయకులు పెద్దిబోయిన శివప్రసాద్, పూజారి నిరంజన్, తాత సత్యనారాయణ, ఎస్కె జహీర్,బోడేటి మోహన్ బాబు, పంది వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

యువతకు భరోసాగా యువగళం పాదయాత్ర

విశాలాంధ్ర - ఏలూరు : రాష్ట్ర అభివృద్ధి, యువతకు భరోసా కల్పించ డానికి లోకేష్ యువ గళం పేరుతో పాదయాత్ర చేస్తున్నారని టిడిపి ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ జన్మదిన సందర్భంగా స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనపై ప్రజల తరఫున పోరాడేందుకు పాదయాత్రగా లోకేష్ వస్తున్నారని తెలిపారు. ఎస్సి, ఎస్టి లు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి కేటాయించిన సబ్ ప్లాన్ నిధులను ఇతర పథకాలకు ఇష్టారాజ్యంగా మళ్ళిస్తున్నారని విమర్శించారు. నిబంధనలకు లోబడి, చట్టాలను గౌరవించి పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు, టిడిపి ఏలూరు రూరల్ మండలం అధ్యక్షులు నేతల రవి, మాజీ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దింటి అమ్మవారి జాతర మహోత్సవాల పనులు ప్రారంభం

విశాలాంధ్ర -కైకలూరు : పెద్దింటి అమ్మవారి రాబోయే జాతర మహోత్స వాల పనులకు తన చేతులమీదుగా అంకురార్పణ జరగడం సంతోషంగా ఉందని అమ్మవారి దయ అందరిపై ఉండాలని కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. సోమవారం కొల్లేటికోట శ్రీ పెద్దింటి అమ్మవారి ఆలయం వద్ద జాతర మహోత్సవాల నిర్వహణ పనులకు ప్రారంభసూచకంగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు పందిరిరాటను పాతారు.తొలుత ఆలయ ఈఓ కందుల వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకస్వాములు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దైవజ్ఞులు నిర్ణయించిన ముహూర్తానికి పందిరి రాట ను పాతారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డీలు కార్పొరేషన్ చైర్ పర్సన్ సైదు గాయత్రీ సంతోషి, ఎంపిపి అడివి వెంకట కృష్ణ మోహన్, జడ్పీటీసీ సభ్యురాలు కురేళ్ల బేబీ తదితరులు పాల్గొన్నారు.

వెలగలమ్మ జాతర మహోత్సవంలో జెడ్పీ చైర్మన్

విశాలాంధ్ర - పాలకొల్లు : పాలకొల్లు మండలం వెలివెల గ్రామంలో వెలగలమ్మ అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ఠ, జాతర మహోత్సవంలో సోమవారం జెడ్పీ చైర్మన్ పాలకొల్లు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి కవురు శ్రీనివాస్ పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మీ, ఏడుకొండలు, గ్రామ సర్పంచ్ కెల్ల సింహాచలం, గ్రామ పార్టీ అధ్యక్షులు గూడూరి నరసింహారావు, మన్నే కోటేశ్వరరావు, మండల, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సొంతింటి కల నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-కాళ్ళ : ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని డి.సి.సి.బి.చైర్మన్, ఉండి వైఎస్సార్సీపీ కన్వీనర్ పీవీ ఎల్.నర సింహరాజు అన్నారు. పెదామిరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో పాల్గొని లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 32 లక్షల మందికి ఇళ్ల స్థలాలిచ్చిన ఘనత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానిదేనని అన్నారు. ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ ఏదో ఒక్క పథకం ద్వారా లబ్ధి పొందుతూనే ఉన్నారని గుర్తు చేశారు. పెదామిరం గ్రామానికి చెందిన216 మంది లబ్ధి దారులకు కొలనపల్లి గ్రామంలో సెంటున్నర చొప్పున కేటాయించారని, వీరికి స్థలమివ్వడమే కాకుండా ఇల్లు కట్టుకునేందుకు లోన్లు ఇచ్చి సహకారాన్ని అందిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్. డి.సోమేశ్వరరావు, జెడ్పీటీసీ పి.సోమేశ్వరరావు, పి.విశ్వనాథరాజు, వి.జయరామ కృష్ణంరాజు ఎస్.ముఖేష్, ఉప సర్పంచ్. కిషోర్, బి.జాషువా తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ గొప్ప నాయకుడు

విశాలాంధ్ర - గణపవరం : ఆనాడు భారత దేశ స్వాతంత్రం కోసం సుభాష్ చంద్రబోస్ అవిరళ కృషిచేసి నేతాజీగా ప్రసిద్ధి చెందిన గొప్ప నాయకుడని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల్ కుమారి అన్నారు. గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి. మధురాజు, చరిత్ర శాఖ ఆచార్యులు డివివి చిన సత్యనారాయణ, డాక్టర్ కె. స్వరూప రాణి, డాక్టర్ జి. వెంకట్రావు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

స్పందనలో 214 అర్జీల స్వీకరణ

- జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర - ఏలూరు : ప్రభుత్వ పరంగా ప్రజలకు అందిస్తున్న పథకాలకు సంబంధించి సమస్యలపై స్పందనలో అందజేస్తున్న అర్జీలపై అధికారులు స్పష్టమైన, నాణ్యతమైన సమాచారాన్ని అందజేసి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా రెవిన్యూ అధికారి ఎవిఎన్ఎస్ మూర్తి, , డిఆర్ డిఏ పిడి ఆర్.విజయరాజు, జెడ్పి సిఇఓ ఆర్. రవికుమార్, ఆర్డీవో కె. పెంచల కిషోర్ లతో కలిసి స్పందన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అధికారులనుద్దేశించి మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో ప్రజలు అందజేస్తున్న అర్జీలకు సంబంధిత అధికారులు సమాచారం ఇవ్వడంలో నాణ్యత పాటించాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్ర జరిగి తీరుతుంది

విశాలాంధ్ర - పాలకొల్లు : జీవో నం.1 లాంటి చీకటి జీవోలు ఆరోజు బ్రిటిష్ వారు తీసుకొచ్చి ఉంటే ఈ దేశానికి స్వాతంత్రం వచ్చేదా అని సాక్షాత్తు న్యాయస్థానాలు ప్రభుత్వాన్ని ప్రశ్నించాయంటే రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చునని పాలకొల్లు ఎమ్మెల్యే రామానాయుడు అన్నారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలో ఉండగా జగన్ పాదయాత్ర చేసిన సమయంలో పాదయాత్రకి అవసరమైన అనుమతులన్నీ అడగగానే ఇచ్చామని కుట్ర పూరితంగా వ్యవహరించలేదన్న విషయాన్ని ఎమ్మెల్యే నిమ్మల గుర్తు చేశారు.

తెలుగుదేశం క్లస్టర్ ఇన్‌చార్జిల సమావేశం

విశాలాంధ్ర-నూజివీడు : తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జులు,బూత్ కన్వీనర్లు,మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులతో నియోజకవర్గస్థాయి సమావేశం సోమవారం నూజివీడు పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి హాజరైన నియోజకవర్గ పరిశీలకులు బొడ్డు వేణుగోపాలరావు, ముద్దరబోయినలు, నియోజకవర్గ నాయకులకు దిశానిర్దేశం చేశారు.నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసే దిశగా సభ్యత్వాలు,ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మండల పార్టీ అధ్యక్షుడు ముసునూరు రాజా,పట్టణ అధ్యక్షుడు మల్లిశెట్టి జగదీష్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నలుగురు సారా తయారీదారుల అరెస్ట్

విశాలాంధ్ర-నూజివీడు : గత రెండు రోజులుగా నూజివీడు ఎస్ఇబి స్టేషన్ పరిధిలోని ముసునూరు,చాట్రాయి మండలాలలో నిర్వహించిన దాడులలో 9 మందిపై కేసులు నమోదు చేయగా నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఇబి ఇన్స్‌పెక్టర్ టి.గోపాలకృష్ణ తెలిపారు. ఈ దాడులలో ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామంలో 500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి 12 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.చాట్రాయి మండలం పోలవరంలో 1500 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు.

వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జహీర్‌కు వైసీపీ నేతల సత్కారం

విశాలాంధ్ర - భీమడోలు : మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని వైసీపీ మైనార్టీ నాయకులు అన్నారు. గుండుగొలను గ్రామానికి చెందిన ముస్లిం నాయకుడు షేక్ మహ్మద్ జహీర్ జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గా నియమితులైన నేపథ్యంలో ఆయనను గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి, అభినందించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉపసర్పంచ్, గ్రామపార్టీ అధ్యక్షులు ముదుండి సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పార్టీ కోసం కష్టించి పని చేసిన వారికి తగిన సమయంలో గుర్తింపు ఇస్తూ పార్టీ శ్రేణులకు అండగా ఉంటున్నారన్నారు. జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ జహీర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పార్టీ కోసం పని చేసిన వారికి తగిన గుర్తింపు ఇస్తున్నారన్నారు. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, ఎంపీ కోటగిరి శ్రీధర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు గొటికల మురళీ, నాయకులు నల్ల శ్రీనివాసరావు, మద్రాపుబాబు, నాగనబోయిన కృష్ణ, యూత్ కమిటీ వారు పాల్గొన్నారు.

25 ఏళ్లు వైకాపాదే అధికారం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : రాష్ట్రంలో మరో 25 ఏళ్లు వైకాపాదే అధికారం అని ఉప ముఖ్యమంత్రి దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం లోని వైకాపా కార్యాలయంలో సోమవారం జరిగిన కన్వీనర్ల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి వైకాపా జిల్లా అధికార ప్రతినిధి మాజీ జెడ్పీటీసీ ముప్పిడి సంపత్ కుమార్ అధ్యక్షత వహించారు. మంత్రి కొట్టు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని పార్టీ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకువెళ్లి ప్రజలకు అవగాహన కల్పించా లని సూచించారు. రాబోయే ఎన్నికల్లో వైకాపాను మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. ఈ సభలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాస్, జడ్పీటీసి ముత్యాల ఆంజనేయులు, పెంటపాడు ఎంపీపీ దాసరి హైమావతి, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కొలుకులూరి ధర్మరాజు, తాడేపల్లిగూడెం ఎంపీపీ శేషులత తదితరులు పాల్గొన్నారు. తాడేపల్లిగూడెం మండలం కన్వీనర్ గా ముప్పిడి సంపత్ కుమార్ పెంటపాడు మండల కన్వీనర్‌గా మైలవరపు పెదబాబు తాడేపల్లిగూడెం వన్ టౌన్ కన్వీనర్ గా కొలుకులూరి ధర్మరాజు టూ టౌన్ కన్వీనర్ గా కర్రీ భాస్కరరావులను నియమిస్తున్నట్లు మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రకటించారు.

నేతాజీకి నివాళులు

విశాలాంధ్ర - లింగపాలెం : శ్రీవిద్య పాఠశాలలో నేతాజీ జయంతిని ఘనంగా జరిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ రత్నాకర్ మాట్లాడుతూ నేతాజీని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకు వెళ్ళాలని అన్నారు. క్రమశిక్షణతో ఉన్నప్పుడు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని పేర్కొన్నారు. నేతాజీ సేవలను కొనియాడుతూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కళ్యాణం కమనీయం

విశాలాంధ్ర -ఆగిరిపల్లి : శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కార్య నిర్వహణ అధికారి భవాని పరిరక్షణలో ఆలయ అర్చకులు స్వామివారిని అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు. ఆదివారం నాడు స్వామివారిని చంద్ర ప్రవాహనం పై కూర్చోబెట్టి గ్రామంలో పురవిదులైన నాలుగు కొట్టాయి లు రోడ్లను ఊరేగింపుగా స్వామివారిని భక్తులకు చంద్రప్రభ వాహనంపై దర్శనమిచ్చారు. ఆదివారం సాయంత్రం పెద్ద కొట్టాయి కళ్యాణమండపంలో శాంతి కళ్యాణ మహోత్సవం జరిపినారు. ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు స్థానిక నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు ఆగిరిపల్లి మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ నరసింహారావు, జడ్పీటిసి పిన్నిబోయిన వీరబాబు, ఎంపీపీ గొల్ల అనూష సోషల్ మీడియా మండల కన్వీనర్ వాకా సక్కేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల పేరుతో మోసపోవద్దు

- జిల్లా ఎస్పి రాహుల్ దేవ్ శర్మ

విశాలాంధ్ర - ఏలూరు క్రైమ్ : ఉద్యోగాల పేరుతో సామాజిక మాధ్యమాలలో చేసే ప్రచారా లను డబ్బులు కట్టి మోసపో వద్దని జిల్లా ఎస్పి రాహుల్ దేవ్ శర్మ తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యా దులు స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై సత్వరమే చట్ట ప్రకారం విచారణ జరిపి, ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ పి మాట్లాడుతూ సైబర్ నేరాలకు గురైన వారు టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫిర్యాదు చేస్తే కేసులలో దర్యాప్తును వేగవంతం చేస్తామన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.

ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించాలి

విశాలాంధ్ర- భీమవరం టౌన్ : టు వీలర్ నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితంగా ఉండాలని జిల్లా ఎస్పీ యు. రవి ప్రకాష్ అన్నారు. సోమవారం ఆయన భద్రత వారోత్సవాలు పురస్కరించు కుని స్థానిక కొత్త బస్టాప్ ఎదురుగా ఉన్న జూపూడి కేశవరావు హై స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం హెల్మెట్ ధరించిన వాహనదారులు తో అవగాహన ర్యాలీనిర్వహించారు. ఈ కార్యక్రమంలో. అడిషనల్ ఎస్పీ. ఏటివి సుబ్బరాజు. డి.ఎస్.పి.బి. శ్రీనాథ్, ట్రాఫిక్ సిఐ జి దాసు, వన్ టౌన్, టూ టౌన్, సిఐలు. కృష్ణ కుమార్, అడబాల శ్రీను, డిఎన్ఆర్, కేజీఆర్, కళాశాలల విద్యార్థులు,పలువురు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది. సామాజిక కార్యకర్తలు., ప్రజలు పాల్గొన్నారు.

రహదారి భద్రత వారోత్సవాలు

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : రహదారులపై ప్రయాణించే వారు రోడ్డు భద్రత నియమాలు పాటించినట్లయితే ప్రమాదా లను నివారించవచ్చని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సూచించారు సోమవారం జీలుగుమిల్లి జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు 34వ రహదారి భద్రత వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించడం సెల్ఫోన్ మాట్లాడటం వలన ప్రమాదాలు జరుగుతాయని అన్నారు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని అన్నారు రింగ్ రోడ్ల వద్ద సిగ్నల్ చూస్తూ జిబ్రా క్రాసింగ్ ఉన్నచోట్ల నడిచి వెళ్లాలని అన్నారు మిమ్ములను మీరు రక్షించుకోండి మీ కుటుంబాన్ని రక్షించుకోండి అనే నినాదంతో విద్యార్థు లకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు ప్రతి వాహనం 40 కిలోమీటర్ల స్పీడు దాటకూడదని సూచించారు ఈ కార్యక్రమంలో ఏఎంవి ఐ. కృష్ణవేణి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికే గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - అనపర్తి : ప్రజా సంక్షేమం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారా యణ రెడ్డి అన్నారు. స్థానిక సచివాలయం-3 పరిధిలో ఆది, సోమ వారంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఎమ్మెల్యే సత్తి పార్టీ నేతలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తో కలిసి ప్రతి గడప గడపకు వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.ఎమ్మెల్యేకి ప్రతి చోటా పూలమాలవేసి, హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడపగడపకు కార్యక్రమం ప్రజాదరణ పొందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్, పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), పార్టీ పట్టణ అధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్, బాలకృష్ణా రెడ్డి, జెడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇదేం కర్మ మన రాష్ట్రానికి

విశాలాంధ్ర - కాకినాడ, తాళ్ళరేవు : కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం తాళ్ళరేవు గ్రామంలో రచ్చ వారి పేట యాదవ పేటలో ముమ్మిడివరం నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాట్ల సుబ్బరాజు ఆదేశానుసారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం తాళ్ళరేవు మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధూళిపూడి వెంకటరమణ (బాబి), మందాల గంగ సూర్యనారాయణ, నడింపల్లి వినోద్, గంజా నూరిబాబు, మేడిశెట్టి సత్తిబాబు, రోళ్ళ చక్రవర్తి, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, బందారు శ్రీను, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

అలుపెరుగని యోధుడు నేతాజీ

విశాలాంధ్ర - దేవరపల్లి : అలుపెరగని స్వాతంత్ర సమయోధుడు నేతాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలని అంబేద్కర్ రిస్ట్ కొండా వినాయక్ పిలుపు నిచ్చారు. మండలంలోని గౌరీపట్నంలో సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల్లో ధైర్య సాహసాలు కలిగిన వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. స్వాతంత్రయమే పరమావధిగా భావించి స్వాతంత్ర పోరాటంలో చురుగ్గా పాల్గొన్న వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఆయన లేకపోయినా అయన ఆశయాలు యువత పాటించాలని అన్నారు . ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రకు భయపడ్డ జగన్

విశాలాంధ్ర - అమలాపురం : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు భయపడి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనుమతి ఇచ్చారని అమలాపురం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు ఎద్దేవాచేశారు. సోమవారం రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆనందరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో నారా లోకేష్ చేపట్టనున్న పాదయాత్ర ప్రభంజనం సృష్టించి జగన్ రెడ్డిని పదవీచితుడ్ని చేస్తుందన్న భయంతో ఉన్నారని ఆనందరావు అన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మళ్ళీ చంద్రబాబు నాయుడు రానున్నారని రాష్ట్రంలో విసిగిపోయిన ప్రజలు జగన్మోహన్ రెడ్డిని ఓడిస్తారని జోస్యం చెప్పారు. సమావేశంలో మెట్ల రమణ బాబు, దెందుకూరి సత్తిబాబు రాజు, పెచెట్టి విజయ లక్ష్మి, అధికారి బాబ్జి, మాజీ జడ్పిటిసి అధికారి జయ వెంకట లక్ష్మీ, దేశం శెట్టి లక్ష్మీ నారాయణ, నల్లా స్వామి, గంధం శ్రీను, బత్తుల ప్రసాద్, వలవల శివరావు తదితరులున్నారు.

విద్యార్థులకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఆల్ ఇన్ ఒన్ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో ఆత్రేయపురంలోని ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఏప్రిల్ నెలలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థినీ విద్యార్థుల ఉత్తీర్ణతకు ఉపకరించేలా జడ్పీ సాధారణ నిధులతో రూపొందించబడిన స్టడీ మెటీరియల్‌ను జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, జడ్పీ సిఈఓ సత్యనారాయణ జిల్లాలోని అన్ని మండల పరిషత్ కార్యాలయాలకు పంపించారు. ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన ఆల్ ఇన్ ఒన్ మెటీరియల్‌ను పరిశీలించిన ఎంపీడీఓ నాతి బుజ్జి, ఎంఈఓ వరప్రసాదరావు మాట్లాడుతూ, తెలుగు, ఇంగ్లీషు మీడియంలలో అందించిన ఈ మెటీరియల్ విద్యార్థుల ఉత్తీర్ణతకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

అచ్చియపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని చీపురుపల్లి పంచాయతీ పరిధిలోని అచ్చియపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలో ప్రతీ ఇంటికి తిరుగుతూ వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ఆర్థికంగా రాష్ట్ర అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సీఎం జగన్మోహన్ రెడ్డి గారు ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలకు ఎక్కడా రాజీ పడకుండా అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కె రమేష్, ఎంపీపీ జ్యోత్స్న, కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, చాలమల సూజీరాజు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కొవ్వూరు : స్థానిక తెదేపా కార్యాలయంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కొవ్వూరు నియోజకవర్గ తెదేపా ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయి చౌదరి కంటమని రామ కృష్ణల ఆధ్వర్యంలో కేక్ ని కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడానికి జగన్ జీవో నెంబర్ వన్ విడుదల చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జీవో నెంబర్ వన్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ మాజీ చైర్మన్ చిన్ని, సూర్య దేవర రంజిత్, మద్ది పట్ల శివ రామకృష్ణ, జీవీ చలం, తోరం నగేష్, ముల్లపూడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

చాగల్లులో ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చాగల్లు : మండలంలోని ఊనగట్ల గ్రామంలో బొల్లిన శివ నాగేంద్ర ఆద్వర్యం లో సోమవారం నారా లోకేష్ జన్మదిన వేడుకలు జరిగాయి. చాగల్లు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆళ్ల హరిబాబు, కేతా సాహెబ్,నాదెళ్ళ నాని, అబ్బూరి సీతయ్య,దొంగ రామక్రిష్ణ,పెనుమర్తి కిషోర్ గూడపాటి శ్రీను,కారింకి సత్యనారాయణ, ఫుల్లూరి వెంకటేశ్వర రావు ,వీరవల్లి సత్యన్నారాయణ, ప్రత్తి సురేష్, మనెల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లిలో లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - దేవరపల్లి : బడుగు బలహీన వర్గాలకు విశేష సేవలు అందిస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని గోపాల పురం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. దేవరపల్లిలో ఆయన పార్టీ కార్యాలయంలో నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా జన్మదిన కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కె. రవికుమార్, జె. వెంకటేశ్వరరావు, మెరుపో ఆదియా, ముప్పిడి అశోక్ కుమార్, చింతాల దాసు, బొల్లిన బాబి, దేవా, గుద్దే వెంకట సుబ్బారావు, జమి సూర్యచంద్రం, ఉప్పలపాటి వెంకటేశ్వరరావు, పటాన్ వల్లి, పి. రాజు, వీరమల్లు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్‌గా డాక్టర్ బాలకృష్ణ

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఉంగుటూరు మండల సచివాలయ కన్వీనర్ గా ఉంగుటూరు వన్ ఎంపీటీసీ సభ్యుడు డాక్టర్ పెనుగొండ బాలకృష్ణను వైయస్సార్ పార్టీ అధిష్టాన వర్గం ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు అయన సోమవారం విలేకరులకు తెలిపారు. బాలకృష్ణ వెలుగు సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలను పొందారు. ఉంగుటూరు వన్ ఎంపీటీసీగా ఉన్న బాలకృష్ణ మండల పరిషత్ విప్‌గా వ్యవహరిస్తున్నారు.

దవులూరిని కలిసిన ఆవాల

విశాలాంధ్ర - సామర్లకోట : రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్మన్‌గా రెండోసారి అవకాశం కల్పించినందుకు ఆవాల రాజేశ్వరి లక్ష్మీనారాయణ దంపతులు పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరు దొరబాబును సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆవాల దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆవాల రాజేశ్వరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రెండోసారి రాష్ట్ర అయ్యరక కార్పొరేషన్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దొరబాబుకి బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణకు కృతజ్ఞతలు తెలియజేశారు. వీరి వెంట ఆవాల లక్ష్మీనారాయణ అనుచరులు భారీగా పాల్గొన్నారు.